## సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద అప్రమత్తంగా ఉండాలి




ప్రజాపక్షం/టేకుమట్ల: లోక్‌సభ ఎన్నికల సందర్భంగా మండలంలోని గర్మిళ్లపల్లి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టు శుక్రవారం సిఐ మల్లేష్ యాదవ్ ఆకస్మిక వహనాలను తనిఖీ చేసారు. ఈ సందర్భంగా వచ్చే పోయే వాహనాలను తనిఖీలు చేస్తూ సూచనలు చేశారు. ఎలాంటి బండి కాగితాలు లేకుండా నడిపిచినచో బండ్లు సీజ్ చేస్తామని అన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న దృష్ట్యా నిభందనల మేరకు నడుచుకోవా లని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గోగికారి ప్రసాద్, పోలీస్ సిబ్బంది,టిఎస్ఎ స్పి సిబ్బంది పాల్గొన్నారు.


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 27 ఏప్రిల్, 2024 | పేజీలు : 05


# "బిజెపి అంటే భారతీయ జనతా పార్టీ కాదు.. బ్రిటిష్ జనతా పార్టీ


‘రిజర్వేషన్లు రద్దు కావాలంటే బిజెపికి ఓటు వేయండి

రిజర్వేషన్లు పెంచాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేయండి

ర్యాంకులు సాధించిన కళాశాలలకు రూ.2 కోట్లు మంజూరు

మెదక్ జిల్లా పెద్దశంకరంపేటలో జరిగిన ‘కాంగ్రెస్ జన జాతర’ బహిరంగసభలో టిపిసిసి అధ్యక్షులు, సిఎం రేవంత్‌రెడ్డి

ప్రజాపక్షం / మెదక్ ప్రతినిధి : "బిజెపి అంటే భారతీయ జనతా పార్టీ కాదు.. బ్రిటిష్ జనతా పార్టీ... మతాలు, జాతుల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని దోచుకోవా లని బిజెపి ప్రయత్నిస్తోంది" అని టిపిసిసి అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విరుచుకుపడ్డారు. ‘రిజర్వేషన్లు రద్దు కావాలంటే బిజెపికి ఓటు వేయండి. రిజ ర్వేషన్లు పెంచాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేసి అండగా నిలబడాలి. మీ భవిష్యత్ మీ చేతుల్లోనే ఉంది. బిఆర్ఎస్, బిజెపి ఒక్కటే. వాళ్ళిద్దరి గూడుపుఠాణీ కూడా ఒక్కటే., పదేళ్ల మోసం చేసిన వారికి ఓటేస్తారా.. వంద రోజుల్లో మీకు సంక్షేమం అందించిన వారికి ఓటేస్తారా ఆలోచించాలి’ అని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మెదక్ జిల్లా పెద్దశంకరంపేటలో జరిగిన ‘కాంగ్రెస్ జన జాతర’ బహిరంగ సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. దొర గడీలు బద్దలు కొట్టి తెలంగాణ తల్లిని బంధ విముక్తి కల్పించిన ఘనత మెదక్ ప్రజలదని, ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుని ప్రజాపాలన కొనసాగించుకుంటున్నామని ఆయన అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తా నన్న కెసిఆర్ మాట తప్పారని, అందుకే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్ల కోసం రూ.22,500 కోట్లు మంజూరు చేసామన్నారు. ఇంటి నిండా ఉద్యోగాలు ఇచ్చుకున్న కెసిఆర్ పదేళ్లలో రాష్ట్రంలో నిరుద్యోగు లకు ఉద్యోగాలు ఇవ్వలేదని విమర్శించారు. కాని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో 30వేల ఉద్యోగాలు భర్తీ చేసామన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, రిజర్వే షన్లు ఇచ్చి వారికి దామాషా ప్రకారం అవ కాశాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీద న్నారు. బిసి జనగణన చేపడితేనే ఈ వర్గాల వారికి దామాషా ప్రకారం రిజర్వే షన్లు అందుతాయని, అందుకే బిసి జనగ ణన చేపట్టేందుకు అసెంబ్లీలో తీర్మానాన్ని ఆమోదించుకున్నామన్నారు. మేమిద్దరం మాకు ఇద్దరు అన్నట్లు మోదీ, అమిత్‌షాకు ఆదాని, అంబానీ తోడయ్యారని, వాళ్లంతా కలిసి రిజర్వేషన్లు రద్దు చేసే కుట్ర చేస్తున్నా రని రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను రద్దు చేసేం దుకే లోక్‌సభలో బిజెపికి 400 సీట్లు కావా లంటోందని రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ కాలనాగు లాంటి వ్యక్తి అని మనసులో పగ పెట్టుకుంటారని, నల్ల చట్టా లపై కొట్లాడిన రైతులపై మోదీ పగ పట్టారన్నారు. రాజ్యాంగాన్ని సమూలంగా మార్చి రైతులను ఆదాని, అంబానీలకు బానిసలుగా మార్చాలని చూస్తున్నారని విమర్శించారు. అంగి మార్చినా.. రంగు మార్చినా బిజినెస్ పాటిల్‌ను బండకేసి కొడతారని, కెసిఆర్‌కు చెప్పిన అనంతరమే బీబీ పాటిల్ బిజెపిలో చేరారని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బిడ్డ బెయిల్ కోసం జహీరాబాద్‌లో బిజెపిని గెలిపించాలని కెసిఆర్ కంకణం కట్టుకున్నారన్నారు. జహీరాబాద్ అభివృద్ధి జరగాలంటే ఈ గడ్డపై కాంగ్రెస్ గెలవాలని, నీతికి, నిజాయితీకి మారుపేరు సురేష్ షెట్కర్‌కు ప్రజలు అండగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు.



**ర్యాంకులు సాధించిన కళాశాలలకు రూ.2 కోట్లు**

ఇంటర్మీడియట్ మొదటి, రెండవ, నాలుగవ ర్యాంకు సాధించిన ప్రభుత్వ కళా శాలల్లో లైబ్రరీల ఏర్పాటుకు రూ.2 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ ప్రాంతానికి తరువాయి 5లో

భూపాలపల్లి జిల్లాలో ఇప్పటి వరకు

## 31,64,280 రూపాయలు నగదు సీజ్

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు 31,64,280 రూపాయలు నగదు సీజ్ చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా తెలి పారు. శుక్రవారం వరంగల్ రిటర్నింగ్ అధికారి కార్యాల యంలో వరంగల్ పార్లమెంట్ పరిధిలోని జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలు, సహాయ రిటర్నింగ్ అధికారులతో సాధారణ పరిశీలకురాలు సంగీత రణ్వీర్ చంద్, వ్యయ పరిశీలకులు ధీరజ్ రంగా, పోలీస్ పరిశీలకు లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావే శంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో 317 పోలింగ్ కేంద్రా లున్నాయని, వాటిలో 61 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలున్నట్లు తెలిపారు. 206 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తున్నామని, మిగిలిన పోలింగ్ కేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. హోమ్ ఓటింగ్ కు 85 మంది దరఖాస్తు చేసుకున్నారని, మూడు రూట్లుగా విభజించామని, మూడు టీములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మూడు ఎస్ఎస్‌టి టీములు, 3 ఎఫ్ ఎస్ టి టీములు, 2 వివిస్టీ టీములు ఏర్పాటు ద్వారా నిరంతర పర్య వేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. సీజ్ చేసిన నగ దుకు తగిన ఆధారాలు చూపిస్తే విడుదల చేస్తున్నామని అన్నారు. మొత్తం ఓటర్లు లో 1819 సంవత్సరాల వయ స్సున్న ఓటర్లు 7898 మంది, 80 ఏండ్లు పైబడిన వారు 4733, దివ్యాంగ ఓటర్లు 4923 మంది ఉన్నట్లు తెలిపారు. 32 మంది సెక్టార్ అధికారులు, 317 మంది బూత్ స్థాయి అధికారులు విధులు నిర్వ హిస్తున్నారని ఆయన పేర్కొ న్నారు. 179 లోకేషన్స్ గా విభజించినట్లు తెలిపారు. సమ స్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంతంగా పోలింగ్ జరిగేం దుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎస్పి కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్డీఓ నరేష్, డిపిఆర్వో శ్రీనివాస్, ఆర్డీఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.



జహీరాబాద్ లోకసభ స్థానానికి

## 14 మంది అభ్యర్థులు




18 నామినేషన్‌లు తిరస్కరణ

ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః జహీరాబాద్ లోక సభ స్థానానికి అభ్యర్థుల నామినేషన్లలో 14 మంది అభ్యర్థులు 18 నామినేషన్‌లు తిరస్కరించినట్లు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. ఈ నెల 18 నుండి 25 వరకు స్వీకరించిన నామపేషన్ల ప్రక్రియలో భాగంగా 40 మంది అభ్యర్థులు 68 సెట్లు , వివిధ పార్టీల అభ్యర్థులు స్వాతంత్ర అభ్యర్థుల నుండినామినేషన్లు స్వీక రించడం జరిగిందని ఆమె తెలిపారు. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం శుక్రవారం జహీరాబాద్ పార్లమెంట్ సాధారణ ఎన్నికల పరిశీలకు గోపాల్ జి. తివారీజ ఐ.ఏ.ఎస్ సమక్షంలో నిర్వహించిన అభ్యర్థుల నామినే షన్ల పరిశీలనలో 14 మంది అభ్యర్థులు, 18 నామినేష న్‌లు తిరస్కరించినట్లు రిటర్నింగ్ అదికారి ,జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు.

### వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర చట్టం కోసం

# ఐక్య రైతాంగ ఉద్యమాలు అవసరం



**ప్రజాపక్షం/నర్సంపేట:** వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధర చట్టం కోసం ఐక్య రైతాంగ ఉద్యమాలు అవసరమని, ఆరుగాలం కష్టపడి దేశ ప్రజానీకంకు అన్నంపెట్టే రైతన్న పండించే పంటలకు మద్దతు ధర చట్టాలు అవసరమని హైకోర్టు రిటైర్డ్ చంద్ర కుమార్ అన్నారు. వరంగల్ నగరంలోని లేబర్‌కాలనీలో ఉన్న అల్పాహారం ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా సదస్సు వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని దోచుకుంటున్న వారికి అనుకూలంగా చట్టాలు తయారు చేసి కాపాడుతున్నారన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతు పండించే పంటలకు చట్టాలు లేవని అంటూ ఇది వివిధ రాజకీయ పార్టీల వైఫల్య మన్నారు. ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలపై, రైతు సంఘాల ఐక్య ఉద్యమాల ద్వారా మాత్రమే సాధ్యపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ వెంకట్ నారాయణ, ఆచార్యులు వీరస్వామి, రైతు సంఘాల నాయకులు గద్దం సదానందం, రాచర్ల బాలరాజ్, వల్లందాస్ కుమార్, ఓదెల రాజయ్య, సోమ రాంమూర్తి, నగేష్, ఊరటి హంసల్‌రెడ్డి, సిరుల రవీందర్, మోహన్‌రావు, బుచ్చిరెడ్డి, అంబయ్య, దామోదర్ రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాములోరి దర్శనం... కమనీయం.... రమణీయం



**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ మండల కేంద్రంలో శ్రీసీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం నిర్వహించే శ్రీ సీతారామచంద్ర స్వామి పెద్ద రథోత్సవం కమనీయం... రమణీయంగా.... కన్నుల పండుగలా సాగింది. సీతారాములను దర్శనం చేసుకునేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చి మొక్కులు సమర్పించి వేడుకున్నారు. అనంతరం రామాలయంలో సీతారామచంద్రస్వామి నాగవల్లి, ద్వాదశ ప్రదక్షణ, పవళింపుసేవా కార్యక్రమాన్ని అర్చకులు పరాశరం సత్యనారాయణ చార్యులు, సీతారామచార్యులు, వెంకటాచార్యులు, రాఘవాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు భక్తి శ్రద్ధలతో వేడుకొని స్వామివారికి మొక్కులు సమర్పించారు.

## కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని కేసిరెడ్డిపల్లి, బోనకొల్లూరు గ్రామాల నుండి పలువురు మాజీ వార్డు మెంబర్లు, నాయకులు సుమారు వంద మందిని డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తామని, రానున్న రోజులలో ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, అరవిందర్‌రెడ్డి, మేకల రాజు, కేసిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షుడు రమేష్, బోనకొల్లు గ్రామశాఖ అధ్యక్షులు స్వామి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సాధారణ కాన్పులకే ప్రాధాన్యత ఇవ్వాలి



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ కాన్పులు జరిగేలా చూడాలని డీఎంహెచ్‌వో డాక్టర్ హరీష్‌రాజ్ వైద్యులను ఆదేశించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు సాధారణ కాన్పుల గురించి ప్రభుత్వ ఆసుపత్రికి రావాలన్నారు. అలాగే ఎండలు బాగా మండుతున్న కారణంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఆసుపత్రిలో, హెల్త్ సబ్‌సెంటర్లలో అధిక మోతాదులో స్టాక్ ఉండాలన్నారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ సుగుణాకర్ రాజు, డీఐఓ డాక్టర్ మహేందర్,డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీదేవి, ఎంసీహెచ్ పీఓ డాక్టర్ రవీందర్ గౌడ్, పీవో డాక్టర్ భాస్కర్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అశోక్ కుమార్, పీసీహెచ్ మండల వైద్యాధికారి డాక్టర్ సిద్దార్థ రెడ్డి, సీఎస్సీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మహేష్‌కుమార్, డాక్టర్ స్వప్న, డాక్టర్ విద్యావతి, డాక్టర్ మానస, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ రవళి, జిల్లా వైద్యశాఖ సూపర్‌వైజర్స్, స్టాఫ్‌నర్స్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ



**ప్రజాపక్షం/కమలాపూర్:** శ్రీసీతారామచంద్రస్వామి రథోత్సవం సందర్భంగా మిత్రా యూత్ ఆధ్వర్యంలో రథోత్సవానికి వచ్చిన భక్తులందరికి మజ్జిగ ప్యాకెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని యూత్ సభ్యులు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసి ఉదారతను చాటుకున్నారు. దీంతో యూత్ సభ్యులను దర్శనానికి వచ్చిన భక్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మిత్ర యూత్ అధ్యక్షులు కన్నూరి శ్రీధర్ చారి, ఉపాధ్యక్షులు బొజ్జం ప్రశాంత్, ముఖ్య అతిధులు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొనిశెట్టి మునిందర్, పోస్ట్ ఆఫీస్ మేనేజర్ ఆడెపు చంద్రమోహన్, మిత్ర యూత్ గౌరవ అధ్యక్షులు ఆడెపు శ్రీకాంత్, పాల్గొన్నారు.

### అండర్ 16 జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు

# ఆర్టీసీ కండక్టర్ కుమారుడు ఎంపిక



**ప్రజాపక్షం/నర్సంపేట:** అండర్ 16 జాతీయ స్థాయి క్రికెట్ పోటీలు వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసీ కండకర్ గా విధులు నిర్వహిస్తున్న ఎండి జానీపాషా కుమారుడు అష్రఫ్ ఫాషా అండర్ 16 జాతీయ స్థాయి స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 29,30 తేదీలలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్ష్మీ కాంత్ అరోరా స్టేడియంలో తన సత్తా చూపించబోతున్నట్లు అధికార కాంగ్రెస్ పార్టీ అనుబంధ యూనియన్ ఐఎన్‌టీయూసి స్టాఫ్ అండర్ వర్కర్స్ యూనియన్ (ఎస్‌డబ్ల్యూయూ) నర్సంపేట డిపో నాయకులు గొలన కొండ వేణు శుక్రవారం తెలిపారు. అష్రఫ్ ప్రస్తుతం నర్సంపేట మండలంలోని లక్నెపల్లి బిట్స్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. గత నెల హైదరాబాద్‌లో జరిగిన అండర్ 16 సెలక్షన్ పోటీలలో తెలంగాణలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన వందలాది మంది క్రికెట్ ఆగాళ్లకు సెలక్షన్ నిర్వహించగా అందులో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి అష్రఫ్ పాషా తెలంగాణ రాష్ట్రం నుండి ఒకే ఒక్క ఆటగాడిగా ఎన్నికకావడం విశేషం. ఆయన బ్యాటింగే కాకుండా ఆల్ రౌండర్ స్థాయి ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్ష్మి కాంత్ ఆరోరా స్టేడియంలో ఈనెల 29, 30 తేదిలలో తన నైపుణ్యాన్ని ప్రదర్శించబోతున్నాడన్నారు. ఈసందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులు , కుటుంబ సభ్యులు, స్నేహితులు ఆయన విజయం సాధించాలని కోరారు.

## వివాహాది శుభకార్యాలకు విచ్చేసిన దనసరి సూర్య



**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** ఏటూర్ నాగారం మండల కేంద్రంలోని మానసపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నెగరుగంటి ముతేష్ కూతురు వివాహానికి మంత్రివర్యులు ధనసరి సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ కాంగ్రెస్ పార్టీ యూత్ రాష్ట్ర కార్యదర్శి ధనసరి సూర్య, కన్నయ్య గూడెం జడ్పిటిసి నామకరం చందు గాంధీ, విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంపల శివకుమార్, మాజీ వార్డు సభ్యులు పాగా నాగరాజు, పడిదల హనుమంతు, రంజిత్ కుమార్, నాయకులు ఎల్లయ్య,లు పాల్గొన్నారు.

## పేదింటి పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం అందించిన శివకుమార్



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** పేదింటి పెళ్లిళ్లకు సామాజిక సేవకుడు కోడూరి శివకుమార్‌గౌడ్ ఆర్థిక సహాయం అందించి మరోసారి తన గొప్ప మనస్సును చాటుకున్నారు. శుక్రవారం మండలంలోని కొన్నె గ్రామంలో పిట్టల ఇస్తారి, శ్యామల కూతురు వివాహానికి అదే గ్రామానికి చెందిన గొల్లపల్లి రాజమణి, బాలయ్య కుమార్తె వివాహాలకు కోడూరు శివకుమార్‌గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్నంశట్టి భద్రయ్య, పశుల సూరి, పశుల కమలాకర్, నాగపురి బిక్షపతి, బాలరాజు, యాట మహేష్, పాల్గొన్నారు.

## వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తె మట్టెలు అందజేత



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని కట్కూర్ గ్రామానికి చెందిన మానుకోట మణెమ్మ,కీ.శే. యాదగిరి దంపతుల ప్రథమ పుత్రిక కావ్య వివాహానికి పుస్తె మట్టెలను అందించారు. తమ కూతురు వివాహానికి పుస్తెమట్టెలు సహా అందించిన వాస్విక్ ఫౌండేషన్ ఛైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్, వైస్ చైర్మన్ నూకల భాస్కర్‌రెడ్డిలకు మానుకోట మణెమ్మ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి ఫౌండేషన్ ముఖ్య సలహాదారులు నిడిగొండ శ్రీనివాస్, పుట్ట నరసింహులు, సిల్వర్ బిక్షపతి, పల్లపు మురళి, పిట్టల శ్రీనివాస్, బండి హనుమంతరెడ్డి, మంగలి చంద్రయ్య, లింగంపల్లి రాజు, జంగ లక్ష్మయ్య, గొడుగుల సతీష్, తమ్మడి ఆంజనేయులు, ప్రశాంత్ పాల్గొన్నారు.

## ఘనంగా సీతరామాలయం ద్వజస్తంభ ప్రతిస్తాపన



**ప్రజాపక్షం/మంగపేట:** ములుగు జిల్లా మంగపేట మండలం తిమ్మంపేట గ్రామంలో నూతన శ్రీ కోదండ రామలయంలో భద్రాచల రామాలయం పండితుల ఆధ్వర్యంలో ధ్వజస్తంభం ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శ్రీ సీతారాముల స్వామి వారికి వేద పండితులచే అభిషేకం చేయించి వివిధ పూల మాలలతో అలంకరించి పూజలు ఘనంగా నిర్వహించడం జరిగింది. భక్తులకు ఆలయ ప్రాంగణంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ త్రాగునిరు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. విగ్రహానికి దాతలు శానం నవీన్ తిరుమల దంపతులు అమ్మవారికి కాసులహారం చెపించిన దాతలు శానం సత్యం నిర్మల దంపతులు అన్నదానం కార్యక్రమానికి రెండు క్వింటాలు బియ్యం ఇచ్చిన దాతలు శానం లక్ష్మీనర్సయ్య లక్ష్మి నర్సమ్మ దంపతులు ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మహాలక్ష్మి అమ్మవారికి యాబై వెల రూపాయలు దాతల రూపంలో సహాయం చేసిన శానం కుటుంబ సభ్యులకు శ్రీరాముని దీవెనలు ఎప్పుడు ఉండాలని కమిటీ కోరారు.

## తీన్మార్ మల్లన్నను కలిసిన వేణు, సందీప్

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్నికైనటువంటి కాంగ్రెస్‌పార్టీ ప్రచార కమిటి కన్వీనర్ తీన్మార్ మల్లన్నను బచ్చన్నపేట మండల కాంగ్రెస్‌పార్టీ యూత్ నాయకులు నల్లగోని వేణుగౌడ్, మచ్చ సందీప్‌కుమార్‌లు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గుర్తు తెలియని ట్రైన్ ఢీకొని యువకుడు మృతి



**ప్రజాపక్షం/జనగామటౌన్:** రైలు పట్టాలు దాటుతున్న వ్యక్తిని గుర్తు తెలియని ట్రైన్ వేగంగా ఢీకొనడంతో యువకుడు మృతిచెందిన సంఘటన పట్టణంలోని రైల్వే స్టేషన్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. జనగామ జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం దౌలత్‌నగర్ గ్రామానికిచెందిన మబ్బు రాజు (27) కొమురవెల్లి దేవస్థానానికి వెళ్లడానికి ఇంట్లో నుండి బయల్దేరి జనగామ రైల్వే స్టేషన్లో రైల్వే ట్రాక్ దాటుతుండగా గుర్తు తెలియని ట్రైన్ వేగంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే చనిపోయాడన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోస్ట్ మార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/కొండపాకః** ఈ వేసవి కాలంలో ఎండలు విపరీతంగా పెరిగిపోవడంతో ప్రయణికుల దాహార్తి తీర్చడానికి కొండపాక మండల పరిధిలోని దుద్దెడ శ్రీ కృష్ణ యాదవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ తాజా సిద్దిపేట జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు మహదే వ్, శ్రీ గోపికృష్ణ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల రాజు, మాజీ ఉప సర్పంచ్ గుండెల్లి ఆంజనేయులు ఎంపీటీసీ గురజాడ బాలాజీ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యాదవ యూత్ సభ్యులు జక్కుల బాలు, గుర్రాల కనకయ్య నూనె శేఖర్, దోమల బాలకిషన్, జక్కుల అనిల్, కోడెల హరీష్, రాజు, ప్రవీణ్, ఎండి నూరుద్దీన్,రాజు, కార్తీక్, అరేపల్లి పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/హనుమకొండటౌన్ :** ఈనెల 28న ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సమూహ సెక్యులర్స్ రైటర్స్ ఫోరం ఆధ్వర్యంలో సెనేట్ హాల్ కాకతీయ విశ్వవిద్యాలయంలో లౌకిక విలువలు.. సాహిత్యం అనే అంశంపై తెలంగాణ రాష్ట్రస్థాయి సదస్సు జరుగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ తాటికొండ రమేశ్ హాజరవుతారన్నారు. తెలంగాణ సాహిత్య అకాడమి పూర్వపు ఛైర్మన్ డాక్టర్ నందిని సిదారెడ్డి ప్రారంభోపన్యాసం చేస్తారు. వక్తలుగా గుమ్మడి అనురాధ, గుంటూరు లక్ష్మీనర్సయ్య, జిలుకర శ్రీనివాస్, సౌదారుణ, ఖాదర్ మోహియుద్దీన్, లోచన్ లౌకిక విలువలు.. సాహిత్య అన్వయం, ఫాసిజం చరిత్ర.. స్వరూ స్వభావాలు, డీకొడింగ్ రామాయణ, సాహిత్య రాముడు.. రాజకీయ రాముడు అనే అంశాలపై ప్రసంగిస్తారు. అనంతరం ఫాసిజం పోకడలను సాహిత్య వస్తువుగా నిర్వహించడంపై ప్యానల్ డిబేట్‌లో రచయితలు పాల్గొంటారని నిర్వాహకులు కాత్యాయని విద్మహే, మెట్టు రవీందర్ ప్రచార కమిటీ సభ్యులు బిల్ల మహేందర్, కోడెం కుమారస్వామి తెలిపారు.

## పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఆరూరి రమేశ్



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** మండలంలోని నాగారం గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో వరంగల్ పార్లమెంటు బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేశ్ పాల్గొని అమ్మవారిని దర్శించారు. ఈ సందర్భంగా గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు ఆరూరి రమేశ్‌కు స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం సీతంపేట గ్రామ మాజీ ఎంపీటీసీ గిన్నారం సుగుణ సదానందం చిన్న కూతురు సుస్మిత రోహిత్‌ల వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అంతకుముందు హసన్‌పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగళ్ల పల్లి తిరుపతి, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి జంపాల యుగంధర్, హన్మకొండ జిల్లా మాజీ ఆత్మ ఛైర్మన్ కందుకూరి చంద్రమోహన్ యాదవ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బండి రజనీకుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు వధూవరులను ఆశీర్వదించారు.

### ఫోన్ ట్యాపింగ్‌లో

# కెసిఆర్, కెటిఆర్ జైలుకు వెళ్లటం ఖాయం

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** హరీష్‌రావు తొందర ఎందుకు.. రాజీనామతో అమరవీరుల స్థూపం వరకు ఎందకు వెళ్లావు.. ఆగస్టు 15వరకు గడువు ఉంది.. స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేసి సిద్దంగా ఉండాలని. రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి మాట ఇస్తేతప్పడని..ఆగస్టు 15 వరకు రైతు రుణమాఫీ తప్పక చేస్తాడని మంత్రి కొండ సురేఖ అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ నేతలకు లోకసభలో గెలిచేదమ్ములేక కాంగ్రెస్‌ను ఓడించేందుకు బిజెపితో లోపాయికారి ఒప్పందం చేసుకుంటున్నాయన్నారు. లిక్కర్ కేసులో ఎంఎల్‌సి కవిత జైలుకు వెళ్లిందని..ఫోన్ ట్యాపింగ్ కేసులో కెసిఆర్‌తో పాటు, కెటిఆర్ సైతం జైలుకు వెళ్లక తప్పదని జోస్యం చెప్పారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మాజీ మంత్రి హరీష్‌రావు కాంగ్రెస్ గ్యారంటీలు గురించి మాట్లాడే ముందు 10ఏండ్ల కాలంలో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో ఎన్ని హామీలు అమలు చేశామని చూసుకోవాలన్నారు. తాము అధికారంలోకి వచ్చి కేవలం 120 రోజులైందని. ఇప్పటికే 5 గ్యారంటీలను అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

**రిజర్వేషన్లు రద్దుచేస్తానంటున్న బిజెపికు ఓటేయ్యద్దు**

సిద్దిపేటలో జరిగిన బిజెపి సభలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా రిజర్వేషన్లు రద్దు చేస్తానంటున్నారని.. రిజర్వేషన్లు రద్దు చేసే బిజెపి పార్టీకి ఓటేయ్యద్దని మంత్రి కొండ సురేఖ అన్నారు. దేవుడు పేరిట బిజెపి



రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. అయోధ్యలో రామాలయం పూర్తి స్థాయిలో నిర్మాణం కాకుంటే ప్రారంభించారని, వేదపండితులు సైతం రామాలయ ప్రారంభోత్సవాన్ని బహిష్కరించినట్లు తెలిపారు.బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డి రైతుల నుండి భూములను లాక్కోని భూ నిర్వాసితులకు సరైన పరిహారం ఇప్పించలేదన్నారు. మెదక్ జిల్లాకు చెందిన వెంకట్రామ్‌రెడ్డిని చిత్తుగా ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి పేదల బిడ్డ నీలం మధును గెలిపించాలన్నారు. మెదక్ లోకసభ అభ్యర్థి నీలం మధు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీని మెదక్ లోకసభ సీటును కానుకగా ఇవ్వాలన్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఉద్యమకారులు లేరా? బిఆర్ఎస్ నేతలు లేరా ? మాజీ కలెక్టర్ , ఎంఎల్‌సిగా ఇవ్వాల్సిన అవసరం ఏముందన్నారు. బిసి గణనకు తీర్మానం చేసిన పార్టీ కాంగ్రెస్ అన్నారు.ఈకార్యక్రమంలో పిసిసి కోఆర్టినేటర్ మక్సూద్, రాష్ట్రనాయకులు గూడురి శ్రీనివాస్, తాడూరి శ్రీనివాస్, సిద్దిపేట ఇంచార్చి హరికృష్ణ, దుబ్బాక ఇంచార్చి శ్రీనివాస్‌రెడ్డి, డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి, మహిళ అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి .నాయకులు అత్తుఇమామ్, మార్క సతీష్, శివప్ప, అకాంక్ష రెడ్డి, ఎలక్షన్‌రెడ్డి, నాయిని నర్సింహరెడ్డి, రాజబహదూర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, వహిద్‌ఖాన్ పాల్గొన్నారు.

## కార్మికు హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

**ప్రజాపక్షం/ సదాశివపేటః** కేంద్ర బీజేపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ కార్మికులకు అనుకూలంగా ఉన్న చట్టాలను మార్చ పెట్టుబడిదారులకు ఉపయోగపడే విధంగా చట్టాలు మార్చడం దుర్మార్గమని సిఐటియు జిల్లా ఉపాద్యాక్షులు వి. ప్రవీణ్ కుమార్ అన్నారు. మేడే పురస్కరించుకొని ఆటల పోటీలు మేడే నిర్వాణ కమిటీ నిర్వహించడం జరుగుతుంది. శుక్రవారం సిద్దాపూర్ కాలనీలో ఉన్న ఈద్గా మైదానంలో క్రికెట్ టోర్నమెంట్ సిఐటీ జిల్లా ఉపాద్యక్షులు వి. ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. కార్మికుల మద్య చీలికలు సృష్టిస్తున్నారన్నారు. కార్మిక హక్కులను కాపాడడం కోసం కార్మికులందరు ఐక్యంగా పోరాటాలు



నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్లో మెదక్ ఎంఆర్ ఎఫ్, ప్లాంట్ ఎంఆర్‌ఎప్, పరిశ్రమ, పెబ్ పెన్నార్ పరిశ్రమ కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేడే నిర్వహణ కమిటీ సభ్యులు బొబ్బిలి రాజయ్య, టీ అనిల్ ఎస్ శ్రీనివాస్ మల్లేశం, నాయుడు నాగరాజు, అశోక్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిజెపిలవి బూటకపు హామీలు

**ప్రజాపక్షం/దామెర:** కాంగ్రెస్, బీజేపీ పార్టీల బూటకపు హామీలను నమ్మి మోసపోవద్దని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం దామెర మండలంలోని కొగిల్వాయి, వెంకటాపూర్, సింగరాజుపల్లి, పులుకుర్తి, ల్యాదెల్ల, దామెర, ఒగ్లాపూర్, దమ్మన్నపేట, తక్కళ్లపాడ్, ముస్త్యాలపల్లి, పసరగొండ, ఊరుగొండ, దుర్గంపేట, సీతారాంపురం గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలకు రూ. 2500, ఉచిత విద్యుత్ ఎక్కడా అని ప్రశ్నించారు. తెలంగాణకు తీరని



ద్రోహం చేసిన పార్టీలుగా బీజేపీ, కాంగ్రెస్‌లు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. ఈ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు చెంప చెల్లుమనేలా ప్రజలు బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ రైతులను మోసిగించింది

**ప్రజాపక్షం/తొర్రూరుః** రైతులకు ఋణమాఫి చేయకుండా బిఆర్ఎస్ పార్టీ రైతులను మోసగించిందని పీఎసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ అన్నారు. శుక్రవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం 2014లో రైతులకు రూ. 1 లక్ష ఋణమాఫి చేస్తామని హామి ఇచ్చిందని, ఋణమాఫి చేయలేదని, మళ్ళీ 2018 ఎన్నికల సమయంలో ఋణమాఫి చేస్తామని చెప్పి చేయకపోవడంతో 2023లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారన్నారు. ఎంఎల్ఎ హరీష్‌రావు రాజీనామా చేస్తే ఏమవుతుందని, ప్రజలను, రైతులను మోసం చేసి మాజీ సీఎం కేసీఆర్‌ను రాజీనామా చేయిం



చాలని ఆయన విమర్శించారు. పాలకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్‌కు 20 వేల మెజార్టీ వస్తుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి అనడం హాస్యాస్పదమన్నారు.ఈసమావేశంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు అనుమాండ్ల తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల, పట్టణ అధ్యక్షులు సుంచు సంతోష్, సోమ రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, పాల్గొన్నారు.

## 29న కడియం కావ్యకు మద్దతుగా సభ

**ప్రజాపక్షం/హన్మకొండ:** వరంగల్ పార్లమెంట్ ఇండియా కూటమి అభ్యర్థి కడియం కావ్యకు మద్దతుగా ఈ నెల 29న సీపీఐ ఆద్వర్యంలో హంటర్ రోడ్‌లోని డి కన్వెన్షన్ హాల్‌లో ఉదయం 11 గంటలకు సభ నిర్వహించడం జరుగుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఈరాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావుతో పాటు జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సభకు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మల్లూరు గుట్ట మీద వేలం పాటలు



**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండలం మల్లూరు హేమచల శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం లో 2024 జాతర వేలం పాటలు 19 మే నుండి 28 వరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలు 5 మే 2024 నుండి 4 జూన్ వరకు ఒక నెల గుడి మీద దుకాణం వేలం పాటలకు వేలం వేయబడును ఎవ్వరికైనా వేలంలో పాల్గొనాలంటే 29 ఏప్రిల్ 2024 సోమవారం ఉదయం 11 గంటల నుండి దేవాలయ ప్రాంగణంలో మండపం నందు అధికారుల పర్యవేక్షణలో జరుగును లడ్డు తయారు అమ్ముకొనుటకు 100000 రూపాయలు డిపాజిట్ చెయ్యాలి తలనిలాలు 200000 కొబ్బరి ముక్కలు 10000 పూల దండలు 5000 చెప్పుల స్టాండ్ 5000 ఫోటోలు తీసుకునే హక్కు 5000 ఇవి దరావత్తు పెట్టి వేలం పాటలో పాల్గొనవచ్చు అని ఆలయ ఈవో ప్రకటించారు.

## కల్యాణానికి కోటి తలంబ్రాలు సిద్ధం




**ప్రజాపక్షం/గజ్వేల్ :** గజ్వేల్ శ్రీ సీతారామ, ఉమామహేశ్వరుల కళ్యాణానికి గోటి తలంబ్రాలు సిద్ధం చేస్తున్నట్లు శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపకులు రామరాజు పేర్కొన్నారు. శుక్రవారం శ్రీ శేషసాయి మోక్షమందిరంలో గోటి తలంబ్రాలు సిద్ధం చేస్తున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. భద్రాచల దేవస్థానంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణానికి 150 కిలోల గోటి తలంబ్రాలను అందించిన చరిత్ర రామకోటి సంస్థకు దక్కిందని, అదే సంకల్పంతో గజ్వేల్ లో త్వరలో జరిగే శ్రీ సీతారాములకు కూడా గోటి తలంబ్రాలు అందిచాలని భక్తుల కోరిక మేరకు శ్రీకారం చుట్టినట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య గుప్త, రాంరెడ్డి, శేషసాయి భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు తస్మా జాగ్రత్త: ఎస్ఐ



**ప్రజాపక్షం/రేగోడు:** మండల కేంద్రంలోని ఆయా గ్రామాల్లో వేసవి సెలవుల సందర్భంగా విద్యార్థులు చెరువుల బావిల వద్దకు పిల్లలను వెళ్ళని వద్దని విద్యార్థులకు బైకులు మోటార్ ఇవ్వద్దని తల్లిదండ్రులకు ఎస్సై రాజయ్య సూచించారు.

## పార్లమెంట్ జనరల్ అబ్జర్వర్ గోపాల్‌ను కలసిన జిల్లా ఎస్పీ



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః** జహీరాబాద్ పార్లమెంట్ జనరల్ అబ్జర్వర్ గోపాల్ జి. తివారీ ,మెదక్ పార్లమెంట్ ఎన్నికల పోలీసు అబ్జర్వర్ రామేశ్వర్ సింగ్ ఐ.పి.ఎస్‌లను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ కలిపారు. అనంతరం జిల్లా అబ్జర్వర్స్ మాట్లాడుతూ మే 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికల దృష్యా్ట జిల్లాలో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండ అక్రమ డబ్బు మద్యం, రవాణాలకు తావులేకుండా పారదర్శకంగా ఎన్నికల నిర్వహణనే లక్ష్యంగా విధులు నిర్వహించాలని సూచించారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని శాతాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరబోయిన కృష్ణమూర్తి,లక్ష్మి దంపతుల కుమార్తె అఖిల,జగదీశ్వర్ యాదవ్‌ల వివాహ వేడుకలు శుక్రవారం దేవరుప్పుల మండలంలోని కోలుకొండలోని చందనగార్డెన్స్‌లో జరుగగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, నాయకులు యాక సోమయ్య, కె శ్రీనివాస్, చిలువేరు కృష్ణమూర్తి, రాజు, ఎ రాఘవరావు, పసులాది వెంకటేష్, ఏలూరి యాకన్న, కొండయ్య, పాల్గొన్నారు.

## వాయిదాపడ్డ మండల సభ




**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** వేసవి తాపం మండుతున్న ఎండలతో శుక్రవారం ప్రారంభమైన మండల సభకు 13 మంది ఎంపీటీసీలకు గాను కేవలం ఇద్దరు ఎంపీటీసీలు హాజరుకావడం, మిగతా 11 మంది సభ్యులు, అధికారులు సభకు గైర్హాజరు కావడంతో పూర్తి కోరం లేకపోవడం వల్ల ఎంపీపీ మేకల వరలక్ష్మి మండల సభను వాయిదా వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, తహశిల్దార్ పురం యుగేందర్, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు అల్లిబిల్లి కృష్ణ, సుల్తాన్ దేవేందర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు




**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** రఘునాథపల్లి గ్రామశివారు కాటమయ్య గుడి దగ్గర్లోని కాండ్ల వాగు నుండి శుక్రవారం ఉదయం సుమారు ఆరున్నర గంటల ప్రాంతంలో రెండు ట్రాక్టర్లతో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారన్న పక్కా సమాచారంతో పోఈసులు అక్కడికి వెళ్లి ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న మండల కేంద్రానికి చెందిన సుర సుమన్, దండ్ల ఐలయ్యపై కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ దూదిమెట్ల నరేష్ తెలిపారు.

## వధువరులను ఆశీర్వధించిన మాజీ మంత్రి

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని తిర్మలాయపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దొంతరబోయిన రాజయ్య కుమారునీ వివాహ వేడుకలో శుక్రవారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల ప్రాధాన కార్యదర్శి పూస మధు, ప్యాక్స్ డైరెక్టర్ దొంతరబోయిన యాదగిరి, గజవెల్లి ప్రసాద్, రాజు, బక్క ఎల్లయ్య, కుమారస్వామి, అన్నెపు వెంకన్న పాల్గొన్నారు.

## దేవుళ్లను దర్శించుకున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు



**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** హనుమకొండ జిల్లా ఐనవోలు మండలంలోని మల్లికార్జున స్వామిని, కొండపర్తి గ్రామంలోని శివాలయంలను శనివారం ఎన్నికల వ్యయ పరిశీలకులు ఎ.ధీలీబన్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లికార్జున స్వామి గుడి ప్రాముఖ్యత, కొండపర్తి గ్రామంలోని శివాలయ గుడి ప్రాముఖ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారి వెంట స్థానిక తహశీల్దార్ కె.విక్రమ్ కుమార్, ఎఆర్ఐ ఏం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను అధిగమిస్తూ ధైర్యంగా జీవించాలి



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** మానసిక వత్తిడిని జయించి ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మంచినీటి సరఫరా, అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పన, గ్రామ పంచాయతీల్లో చేపట్టిన పనులు, ఉపాధి హామీ పథకం పనులు తదితర అంశాలపై ఎంపిడీవోలు, డిపివోలు, మండల ప్రత్యేక అధికారులు, పంచాయతి రాజ్, గిరిజన సంక్షేమ, టిఎస్ఈడబ్ల్యూ ఐడిసి ఇంజినీరింగ్, విద్యా శాఖ, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల గణపురం మండలం కర్కపల్లి గ్రామ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న పల్లెబోయిన శ్రావణి మరణానికి శ్రద్ధాంజలి ఘటించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, బయం, దిగులుతో సమస్యలు అధిక మవుతాయని, వాటన్నిటినీ అధిగమిస్తూ ధైర్యంగా జీవించాలని అన్నారు. విధుల నిర్వహణలో ఏదేని సమస్య వస్తే ఎంపిడిఓ, డిపిఓ దృష్టికి తేవాలని అక్కడ పరిష్కారం కాని పక్షంలో నేరుగా తనకు తెలియ చేయాలని అన్నారు. ప్రతి రోజు సాయంత్రం 4 నుండి 7 గంటల వరకు కలెక్టరేట్ కార్యాలయంలో అందుబాటులో ఉంటానని కార్యదర్శులు నేరుగా కలసి సమస్యను చెప్పాలని తెలిపారు. సమస్యను మనలోనే దాచుకుని మదన పడటం వల్ల అది అనేక రుగ్మతలకు దారి తీస్తుందని, తద్వారా మనసులో మానసిక సంఘర్షణ జరిగి ఆత్మహత్యల వైపు నడిపిస్తుందని అన్నారు. విధుల పట్ల క్రమశిక్షణ, అంకితభావం కలిగి ఉండాలని, మానసికంగా కృంగిపోయి క్షణికావేశంలో అఘాయిత్యాలకు పాల్పడి విలువైన ప్రాణాలను తీసుకోవద్దని సూచించారు. ప్రతి ఒక్కరికి వారి వారి స్థాయిని బట్టి సమస్యలు ఉంటాయని, ప్రపంచంలో సమస్యలు లేని మనుషులు ఉండరని, ప్రతికూల పరిస్థితిల్లో కూడా మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు విజ్ఞప్తి మేరకు స్టడీ టూర్లు, వత్తిడి అధిగ మించేందుకు మెడిటేషన్ వంటి కార్యక్రమాలు నిర్వహణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఓ నారాయణరావు, జడ్పి సీఈఓ విజయలక్ష్మి, డిఆర్డీఓ నరేష్, గ్రిడ్ ఈ ఈ మాణిక్యరావు, అన్ని మండలాల మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎపివోలు, పంచాయతి కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లు తెలంగాణ ప్రజలను పిడించిన బిఆర్ఎస్



**ప్రజాపక్షం/పర్వతగిరి:** భారతదేశంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుల మతాల మధ్య చిచ్చుపెట్టి ఓట్లు దండుకునే పద్ధతి అవలంభిస్తుందని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందికట్ల అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి దిలీప్‌గౌడ్ మండిపడ్డారు. శుక్రవారం పర్వతగిరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన యూత్ కాంగ్రెస్ సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా ప్రయివేటుపరం చేసిన ఘనత బీజేపీదే అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని బీజేపీ 12 కోట్ల ఉద్యోగాలను తీసివేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగంలో ఇప్పటికీ 60 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. నరేంద్ర మోడీ పాలనలో పుస్తెలు అమ్ముకొని జీవనం సాగించే పరిస్థితి తెచ్చారన్నారు. తెలంగాణలో రాజరిక పాలన చేసిన కేసీఆర్ అధికారం పోయిన తరువాత బయటకు వచ్చి తిరుగుతున్నారన్నారు. బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే బీజేపీకి ఓటు వేసినట్లేనని, రెండు పార్టీలు ఒకటే అన్నారు. పార్లమెంటు ఎంపీ అభ్యర్థి అయిన కడియం కావ్యను గెలిపించి పార్లమెంటు పంపించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్క యువజన కాంగ్రెస్ కార్యకర్తపై ఉందన్నారు. మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుకు వేసి కావ్యను గెలిపించి సోనియాగాంధీ, రేవంత్‌రెడ్డి, కేఆర్ నాగరాజులకు బహుమతిగా ఇద్దామన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు ఆవుల పవన్, నరేశ్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నీరటి ప్రశాంత్, దేవ, పిట్టల లోకేష్, గోపనపల్లి యూత్ కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడు రాము, గణేష్, పృథ్వీ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# సాయిలు సేవలు మరువలేనివి



**ప్రజాపక్షం/గణపురం:** తెలంగాణ తొలి మలి ఉద్యమ కారుడు దివంగత ముక్కెర సాయిలు (సాయన్న) సేవలు మరువలేనివని తెలంగాణ తొలి శాసనసభ సభాపతి, ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన ముక్కెర సాయిలు దశదిన కార్యక్రమం శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ సిరికొండ హాజరై సాయిలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ 23 ఏండ్లుగా సాయన్న తన వెంటే ఉండి టీఆర్ఎస్ పార్టీకి ఎనలేని సేవలు అందించారన్నారు. పార్టీ కార్యక్రమల్లో చురుకుగా పాల్గొంటూ ఇటు పార్టీ శ్రేణులు, అటు ప్రజల గుండెల్లో అలుపెరగని ఉద్యమ నాయకుడిగా తనదైన ముద్ర వేసున్నారన్నారు. సాయన్న నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ సమస్యల పరిష్కారంతో పాటు టీఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని చెప్పారు. ఇలాంటి నాయకుడిని కోల్పోవడం బీఆర్ఎస్ పార్టీకి తీరనిలోటని అన్నారు. భౌతికంగా సాయన్న మన మధ్య లేకపోయినా ఎప్పుడూ మన మనస్సులోనే ఉంటారని అన్నారు. సాయిలు ఆత్మను శాంతి చేకూరాలని ప్రార్థించారు. సాయిలు కుటుంబానికి బీఆర్ఎస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు బైరగాని కుమారస్వామి, జన్నయ్య, కసిరెడ్డి వెంకన్న, మామిడి నరసింహస్వామి, మొటపోతుల చందర్ గౌడ్, తంగెళ్లపెల్లి వెంకట్, అకుల తిరుపతి, పులిగిల్ల సమ్మయ్య, కొవ్వూరి శ్రీనివాస్, ల్యాదల్ల శంకర్,రమణాచారి, తదితరులు ఉన్నారు.

# తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలి



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం యువతి యువకులు విద్యార్థిని విద్యార్థుల పట్ల వారి తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని ఎస్సై మచ్చ సాంబమూర్తి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని గణపసముద్రంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్దకు వచ్చి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. విద్యార్థిని విద్యార్థులు తో స్నేహ పూర్వకంగా ఉండాలని యువత చెడు దారి పట్టకుండా ఎప్పటికప్పుడు వారిపై నిఘా ఉంచాలన్నారు. మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత గంజాయి పొగా గుట్కా తదితర చెడు అలవాట్లకు బానిసలై వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. తల్లిదండ్రులు వారి మీద శ్రద్ధ వహిస్తే వాటిని అరికట్టవచ్చు అన్నారు. యువత తల్లిదండ్రుల పట్ల అశ్రద్ధ వహిస్తే తమ వద్దకు రావాలన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి వారి పిల్లలను చదివిస్తే కొందరు చెడు అలవాట్లకు బానిసలై తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్క తల్లి తండ్రి వారి పిల్లల పట్ల శ్రద్ధ వహించి వారిని ఉన్నత శిఖరాలకు ఎదిగే విధంగా చూడాలన్నారు.

# సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీ భారీ బైక్ ర్యాలీ..



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరిక్రిష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ,ఎంపి అభ్యర్థి నీలం మధు,మాజీ ఎంఎల్ఏ మైనంపల్లి హన్మంతారావు,డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డిలు హాజరైనారు. సిద్దిపేట పట్టణ కేంద్రంలోని బిజెఆర్ చౌరస్తాలో మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి నీలం మధుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం బిజెఆర్ చౌరస్తా నుండి ఎన్ఎస్‌యుఐ,కాంగ్రెస్ పార్టీ యువత,పార్టీ నాయకులు,కార్యకర్తలు ఆధ్వర్యంలో పాత బస్టాండ్,విక్టరీ చౌరస్తా,భారత్‌నగర్ మీదుగా భారీ ర్యాలీ జరిగినది. మైనంపల్లి హన్మంతారావు బైక్‌పై ర్యాలీలో పాల్గోని కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలను ఉత్సహపరిచారు. మెదక్ ఎంపిగా నీలం మధుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు దరిపల్లి చంద్రం,తాడూరి శ్రీనివాస్‌గౌడ్,సూర్యవర్మ,జీవన్ రెడ్డి,బొమ్మల యాదగిరి,చక్రధర్‌గౌడ్,చిట్టి దేవేందర్ రెడ్డి,ముద్దం లక్ష్మి ,అత్తు ఇమామ్,సతీష్‌గౌడ్,కలీమోద్దిన్,దేవులపల్లి యాదగిరి తదితరులు పాల్గోన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**ప్రజాపక్షం/నిజంపేట:** నిజాంపేట మండల వివిధ గ్రామాలు నార్లాపూర్ తిప్పనగుల్ల రజాక్ పల్లి చల్మెడ గ్రామాల బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన నాయకులు కార్యకర్తలు శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో చేర్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ జరగబోయే మెదక్ ఎంపీ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని మైనంపల్లి హనుమంతరావు ఆశాభావం వ్యక్తం చేశారు. నిజాంపేట ఎంపీపీ దేశెట్టి సిద్ధిరాములు, ఎంపీటీసీ లద్ద సురేష్, తాజా మాజీ సర్పంచ్లు అమర్సేనారెడ్డి, నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు అబ్బా రెడ్డి, బురాని రాములు, తిప్పనగుల్ల యాదగిరి, రజాక్ పల్లి నాగరాజ్, పిట్ల మహేష్, ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల ఆధ్యాత్మిక జీవితానికి ఆలయాలు అవసరం



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** ఆధ్యాత్మిక జీవితంలో ప్రజలందరూ సుఖ శాంతులతో తులతూగాలంటే ఆలయాలు అవసరం అని ఉమ్మడి మద్దూరు మండల జడ్పిటీసీ గిరి కొండల్ రెడ్డి, జనగామ నియోజకవర్గం యుత్ అధ్యక్షులు చెట్కూరి కమలాకర్‌లు అన్నారు. ధూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామంలో చౌడలమ్మ, మల్లన్న ఆలయాల నిర్మాణానికి శ్రీ మురళి కృష్ణ యాదవ సంఘం ఆద్వర్యంలో గ్రామస్థులతో కలసి వారు భూమిపూజ కార్యక్రమంలో పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ మాజీ సర్పంచ్‌లు మాజీ ఉపసర్పంచ్‌లు, అన్ని కులసంఘాల పెద్దలు, శ్రీ మురళి కృష్ణ యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గోంన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..



**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండల పరిధిలోని బేగంపేట గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయక పోవడంతో రైతుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గత సోమవారం ప్రజాపక్షం దినపత్రికలో ప్రచురితం కావడంతో స్థానిక నాయకులు,సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో శుక్రవారం పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. సహకరించినచ ప్రతి ఒక్కరికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహా స్వామి హుండీ లెక్కింపు..



**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసంహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాంగంగా ఆలయ హుండి లెక్కింపును శుక్రవారం సిద్దిపేట డివిజన్ పరిశీలకులు వి.రంగారావు పర్యవేక్షణలో నిర్వహించారు.19 అక్టోబర్ 2023 నుండి 26 ఎప్రిల్ 2024 వరకు భక్తులు హుండిలో వేసిన కానుకలు,నగదును ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో లెక్కించగా 5 లక్షల 11 వేల 971 రూపాయాలు రాగా వాటిని స్థానిక యూనియన్ బ్యాంక్ యందు జమ చేసినట్లు కార్యనిర్వాహణ అధికారి తెలిపారు.

## ఎన్నికల సిబ్బంది నియామకం పూర్తి



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః** మే 13 న జరగనున్న జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికలకు సంబందించి సిబ్బంది నియామకం పూర్తయినట్లు పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల అధికారి కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. శుక్రవారం జిల్లా సాదారణ ఎన్నికల పరిశీలకులు గోపాల్ జి. తివారీ సమక్షంలో కలెక్టరేట్‌లోని ఎస్ఐసి వీడియో సమావేశం మందిరంలో పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు విధులు నిర్వర్తిస్తున్న నియోజకవర్గం పోలింగ్ నిధుల కోసం ఎంపిక చేసిన నియోజకవర్గం స్థానికతలను సాధారణ ఎన్నికల పరిశీలకునికి ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు. జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోన నోడల్ అధికారులకు ఈ సందర్భంగా వీడియో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా ఎన్నికల అధికారులతో రెండవ రాండమైజేషన్ పై చర్చ చర్చించారు. నియామకం పూర్తియిన మైక్రో అబ్జర్వర్‌లకు త్వరలో జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు గోపాల్ జి. తివారీ ఆద్వర్యంలో శిక్షణ కార్యక్రమాలకు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సంగారెడ్డి జిల్లా పరిధిలోని సంగారెడ్డి పటాన్‌చెరు ,అందోల్, నారాయణ ఖేడ్, నియోజకవర్గం పూర్తి చేసినట్లు వీరికి నియమించిన అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోన ఏ ఆర్ ఓలు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మాదురి డిఆర్ఓ పద్మజా రాణి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, డీఈఓ వెంకటేశ్వర్లు వెనుకబడిన తరగతుల సంక్షేమ అదికారి జగదీష్, కలెక్టరేల్ ఏఓ పరమేష్, డిఐఓ విద్యా సాగర్, రమేష్,ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## దేశంలో బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగానికి ముప్పు



**ప్రజాపక్షం/కౌడిపల్లి:** భారతదేశంలో బిజెపి మూడో సారి అధికారం చేపడితే రాజ్యాంగానికి ముప్పు వాటిల్లుతుందని జాతీయ మాల మహానాడు మెదక్ జిల్లా అధ్యక్షులు కల్లూరి సంజీవ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఊరట్ల శివన్న, ఈ సందర్భంగా మండల కేంద్రంలో శుక్రవారం రోజు వారు విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ప్రస్తుతం దేశంలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి 400 పై స్థానాలు వచ్చి అధికారం చేపడితే భారత రాజ్యాంగాన్ని మార్చే ప్రమాదం ఉందని కావున బిజెపికి అధికారంలోకి రాకుండా భారత రాజ్యాంగ రచన సంఘం ఆధ్వర్యంలో ప్రజలకు భారత రాజ్యాంగ యొక్క విశిష్టతను తెలియజేస్తూ బిజెపి మోసాలను ప్రజలకు త్వరలో కౌడిపల్లి మండల వ్యాప్తంగా మాల మహానాడు సంఘం వివరిస్తుందనీ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఊరట్ల శివన్న, మండల్ మహానాడుయూత్ అధ్యక్షులు దాడిగా నాగేష్, నర్సాపూర్ మండల అధ్యక్షులు గోవు యాదగిరి, కౌడిపల్లి మండల అధ్యక్షులు నిరుడి కుమార్, నర్సాపూర్ మండల కార్యదర్శి ఆనంద్, మాణిక్యం, బాబు, మైనార్టీ నాయకులు హైమద్ పాల్గొన్నారు.

## మాజీ శాసన సభ్యులు మైనం పల్లి హనుమంతరావు తో పులిమామిడి



**ప్రజాపక్షం/సదాశివపేట :** మెదక్ పార్లమెంట్ ఇంచార్జీ మంత్రి కొండా సురేఖ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు పక్షాన సిద్దిపేటలో ప్రచారన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ శాసన సభ్యులు మైనం పల్లి హనుమంతరావును సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయులు పులిమామిడి రాజు ,వారి మిత్ర బృందం మొదటగా మైనం పల్లి హనుమంతరావు పులిమామిడి రాజుకు పార్టీలో చేరందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నుద్దేశించిన పులిమామిడిరాజు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట అభ్యర్థిగా నీలం మధును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నీలం మధు మనందరి బిసి ముద్దు బిడ్డ అని మనమందరం కలిసి ఒక బిసి నాయకున్ని ఖచ్చితంగా గెలుపించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. నీలం మధుకు అండగా సీ.ఎం.రేవంత్ రెడ్డి, ఆశీర్వాదాలు , సంగారెడి నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే తూర్పు నిర్మాలా జయప్రకాశ్ రెడ్డి అండదండలు ఉన్నాయని అదేవిధంగా మెదక్ నుండి మైనం పల్లి హనుమంతరావు, ,ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత సపోర్ట్ పూర్తిగా ఉన్నదని అదే విధంగా మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం ప్రజలందరూ ప్రతి ఒక్కరు చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించవలసిదిగా కోరారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట నుండి పాజ్జీ భాయ్, హైటెక్ ఖదీర్, బాయి రమేష్; బోయిని రమేష్, మహేశ్, రామన్న, తిర్మల్ ,శ్రీనివాస్, జంగన్న, నందు సోమశంకర్ మొదలగు పాల్గొన్నారు.

## "బిజెపి అంటే భారతీయ జనతా పార్టీ కాదు.. బ్రిటిష్ జనతా పార్టీ

(మొదటిపేజీ తరువాయి)

మహిళా ఐటిఐ ఇచ్చే బాధ్యత తనదేనని, నారాయణఖేడ్‌లో 2వేల ఎకరాలు సేకరిస్తే ఫార్మా విలేజ్ తెచ్చి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యత కూడా తనదేనని సిఎం హామీ ఇచ్చారు. ఆరు గ్యారంటీలనుఒక్కొక్కటిగా అమలు చేసుకుంటున్నామని,ఆర్‌టిసిబస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10లక్షలవరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని, 500లకే పేదలకు గ్యాస్ సిలిండర్ ఇచ్చి 40లక్షల కుటుంబాలను ఆదుకున్నామని, పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించి మీ కళ్లల్లో ఆనందం చూసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని రేవంత్‌రెడ్డి వివరించారు.

**ధైర్యానికి, తెగింపునకు మారుపేరు రేవంత్‌రెడ్డి**

ధైర్యానికి, తెగింపుకు మారు పేరు సీఎం రేవంత్ రెడ్డి అని రాష్ట మంత్రి సి.దామోదర రాజనర్సింహా అన్నారు. తెలంగాణ ప్రజల 60 ఏళ్ల ప్రత్యేక రాష్ట్ర కలను కాంగ్రెస్ పార్టీ సాకారం చేస్తే తొమ్మిదిన్నర ఏళ్ల కుటుంబ పాలనలో తెలంగాణ నాశనం అయ్యిందని మండిపడ్డారు. మాట ఇచ్చి నెరవేర్చే సత్తా కాంగ్రెస్ ఉందని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపి అభ్యర్థి సురేష్, మాజీ మంత్రి మహ్మద్ షబ్బీర్ ఆలీతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు నిర్వహిస్తున్న విద్యార్థులు



**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మనోహరాబాద్ మండలంలోని గౌతోజిగూడ గ్రామంలో సిఎంఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కండ్లకోయ విద్యార్థిలు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు స్పెషల్ క్యాంపు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా వారం రోజులపాటు విద్యార్థులంతా కలిసి ప్రతిరోజు ఒక అంశంపై గ్రామస్తులకు అవగాహన కల్పించనున్నారు. శుక్రవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఇంటింటికి తిరుగుతూ వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.ఎన్ఎస్ఎస్ క్యాంప్ ద్వారా విద్యార్థులు తమ గ్రామానికి వచ్చి అవగాహన సదస్సు ఏర్పాటు చేసినందుకు మాజీ సర్పంచ్ బొడ్డు వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ పంచమి రేణు కుమార్‌లు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలోఎన్ఎస్ఎస్‌స్పెషల్ క్యాంపు విద్యార్థులు, గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.